మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

పెండింగ్ ఫైళ్ళను పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

ప్రజావాణిలో 113 ఫిర్యాదుల స్వీకరణ

మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి ఫైళ్ళను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జిదారుల ఫిర్యాదులను స్వీకరిం వారితో మాట్లాడుతూ వారి సమస్యలను సావధానంగా విన్నారు. వారి సమస్యల సత్వర పరిష్కారానికి జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజావాణి సందర్భంగా మున్సిపాలిటీ, పోలీస్, గృహ నిర్మాణ, విద్యా, వైద్యం, ఉద్యోగ, సంక్షేమ, పంచాయతీరాజ్ తదితర శాఖలకు సంబంధించిన 113 ఫిర్యాదులను అధికారులు నమోదు చేశారు. ఈసమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జెఎల్‌బి హరిప్రియ, డిఆర్‌ఓ రాంరెడ్డి, ఆర్‌డిఓ నవీన్, జిల్లా అధికారులు, అర్జిదారులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

రోడ్డు ప్రమాదాల్లో కుటుంబాలు చిన్నాభిన్నం

మహబూబ్‌నగర్ కలెక్టర్ కుష్బూ గుప్త

అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన పోస్టర్ ఆవిష్కరణ

మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 13, ప్రభాతవార్త : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 13నుండి 18వరకు నిర్వహిస్తున్న "అరైవ్ ఆలైవ్" రోడ్డు భద్రత అవగాహనకు సంబంధించి రూపొందించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సోమవారం తన ఛాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు రోడ్డు భద్రత విషయంలో అత్యంత జాగ్రత్తతో మెలగాలని, రోడ్డుపై ప్రయాణించేటప్పుడు, వాహనాలను నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను తూ.చా. తప్పకుండా పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని అన్నారు. ముఖ్యంగా యువత మందు తాగి వాహనాలు నడప డంకాని, అధిక వేగంతో వాహనాలను నడపడం -మిగతా4లో..

అడవిని వదలి వెళ్లం..

అటవీశాఖ కార్యాలయం వద్ద నినాదాలు చేస్తున్న చెంచులు

అచ్చంపేట, ఏప్రిల్,13 ప్రభాతవార్త: ప్యాకేజీలు వద్దు అడవిలోనే మా జీవితం కొనసాగిస్తామని చెంచులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవా రం అచ్చంపేటలో అటవీశాఖ కార్యాలయం వద్ద డిఎఫ్ఓ కార్యాలయం లో వారు మాట్లాడుతూ నల్లమల్ల అటవీ ప్రాంతంలో సార్లపల్లి,కుడి చింతలబైల్,గ్రామాలలో నివసిస్తున్న చెంచు కుటుంబాలకు పునరావాసం పేరుతో ఫారెస్ట్ అధికారులు చెంచులను అటవీప్రాంతం నుండి వెళ్లాలనే విషయం తెలిసిందే.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజావాణిలో అటవీప్రాంతం నుండి మేము వెళ్లం అని కలెక్టర్‌కి వినతిపత్రం అందించామని తెలిపారు.అనంతరం కలెక్టర్ అటవీ శాఖ జిల్లా అధికారిని కలవాలని చెప్పడంతో అచ్చంపేట డిఎఫ్ఓ కార్యాలయానికి వచ్చామని తెలిపారు. ప్రభుత్వం ఐటీడీఏద్వారా ఏజెన్సీప్రాంతాల్లో ఆదివాసులకు 17పక్కాగృహాలు మంజూరు చేసినప్పటికీ, వాటి నిర్మాణాన్ని అటవీ శాఖ అధికారులు అడ్డుకుంటున్నారని సార్లపల్లి గ్రామానికి చెందిన గురువయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం డీఎఫ్ కార్యాలయానికి వెళ్లి తమ సమస్యను వివరించి వినతిపత్రం ఇచ్చేందుకు ప్రయత్నించామని చెప్పారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి నూతన వస్త్రాలను అందించిన రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ మంత్రి

మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

అమరచింత ఏప్రిల్ 13, ప్రభాతవార్త : ప్రజా సంక్షేమ ప్రభుత్వ ధ్యేయంగా ముందుకు సాగుతామని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి, డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం అమరచింత మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అంగన్వాడి టీచర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ చేశారు. అమరచింత పట్టణంలోని తొమ్మిదో వార్డులో ఇందిరమ్మ ఇండ్లను రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రారంభించి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పీసీసీ అధికార ప్రతినిధి,కేశం నాగరాజుగౌడ్‌తో కలిసి రాష్ట్ర పశుసంవర్ధకశాఖమంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, గత పదేళ్ల పాలనలో ఇండ్లు లేక పేదలు బాధలు పడ్డారని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. పేదలు ఆడపిల్లల పెళ్లిళ్లు చేయడానికి ఇబ్బంది పడుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సంక్షేమ పథకాలు దేవుడిచ్చిన వరమని ఆయన అన్నారు. అమరచింత పెద్ద చెరువు సుందరికరణ అభివృద్ధి పనుల కొరకు మూడు కోట్ల నిధులతో భూమి పూజ చేస్తే ఓర్వలేని బిజెపి పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ మళ్లీ భూమి పూజ నిర్వహించడం ఎంతవరకు సమంజసమని, పాలమూరు ఎంపీ డీకే అరుణ భూమి పూజ చేయడానికి వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ నాయకులు శాంతియుతంగా నిరసన తెలిపితే కాంగ్రెస్ నాయకులపై కేసులు పెట్టారు. అలాగే కాంగ్రెస్ నాయకులను తాగుబోతులు అనడం ఆమె స్థాయికి తగదని ఆయన హితువు పలికారు. ఇప్పటికైన రాజకీయాలు పక్కన పెట్టి అభివృద్ధిలో పోటీపడాలని ఆయన అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ జింక సువర్ణ రవి యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాధా అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కేజీ మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ ముదిరాజ్, ఆత్మకూరు మార్కెట్ డైరెక్టర్లు శ్యామ్ కుమార్, కమలాకర్ గౌడ్, రవికాంత్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మీకాంతరెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు హనుమంతు నాయక్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు తౌఫిక్, ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలు విని.. పరిష్కారానికి ఆదేశించి..

ఫిర్యాదులు స్వీకరించిన అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి

ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

నారాయణపేట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : నారాయణపేట ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల ఫిర్యాదులను సత్వ రమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వ హించిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఫిర్యాదుదారులు సమస్యలను విన్నవిస్తూ అర్జీలను సమర్పించారు. అదనపు కలెక్టర్ ప్రజల సమస్యలను సావధానంగా విని,వాటి పరిష్కారానికి సంబంధితశాఖల అధికారులకు సూచనలు ఇచ్చారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం 48ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఆర్‌డీవో రామచందర్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఓబీసీల లెక్క తేల్చాల్సిందే..

ఈనెల 16న చలో ఢిల్లీ పీసీసీ మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు

మాట్లాడుతున్న పీసీసీ మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు

మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న జనాభా గణనలో ఓబీసీల లెక్క తేల్చాలని పీసీసీ మాజీ అధ్యక్షులు వి.హనుమంతరావు కోరారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాహుల్ గాంధీ కన్యకుమారి నుంచి కాశ్మీర్‌వరకు చేపట్టిన భారత్‌జోడోయాత్రతో దేశంలో ఓబీసీల ఆర్థిక,రాజకీయ స్థితిగతులపై విస్తృతంగా చర్చ జరిగిందన్నారు.ఎవరు ఎంతఉన్నారో వారికి అంతస్థాయిలో వాటా ఉండాలని రాహుల్ గాంధీ పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు ఎన్నికల ముందు కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ ప్రకటించడం జరిగిందన్నారు.తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కులగణన చేపట్టి 56 శాతం బీసీలు ఉన్నారని లెక్క తేల్చి రాజకీయంగా వారికి అవకాశాలు కల్పించడానికి 12 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందన్నారు. గతంలో జరిగిన సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో ఎక్కువ సంఖ్యలో బీసీలు పొందడం జరిగిందన్నారు. ఇప్పుడు జాతీయస్థాయిలో జరిగే జనాభా గణనలో ఓబీసీలకు ప్రత్యేక కాలం కేటాయించి లెక్క తేల్చాలని కోరారు. లేకపోతే ఓబీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓబీసీలకు న్యాయం జరిగేంతవరకు పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఓబీసీ ప్రధానమంత్రి ఉన్నప్పటికీ ఈ వర్గానికి చేసిందేమి లేదని ఆరోపించారు. ఓబీసీల హక్కుల సాధన కోసం ఈనెల 16వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమం చేపడుతున్నట్లు నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర కన్వీనర్ డా. కేతూరి వెంకటేశ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, నాయకులు చంద్రకుమార్ గౌడ్, లక్ష్మణ్, సీజే బెనహర్, రాములు యాదవ్, పరమేష్, ఉషారాణి, తిరుపతయ్య, గోనెల శ్రీనివాసులు, గంజి ఆంజనేయులు పాల్గొన్నారు.

బీపీ మండల్ ఆశయాల సాధనకు కట్టుబడి ఉన్నాం

ఓబీసీలకు న్యాయం కోసం దేశ స్థాయిలో పోరాటం అవసరం

కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఓబీసీల హక్కులు చట్టబద్ధం చేస్తాం

ఓబీసీలకు ఇంకా పూర్తి స్థాయి న్యాయం జరగాల్సి ఉంది

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: బీపీ మండల్ ఆశయాల సాధనకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.మహబూబ్‌నగర్ నగరంలోని పద్మావతికాలనీ గ్రీన్ బెల్ట్‌లో గల బి.పి.మండల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీపీ మండల్ సేవలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. మండల్ కమిషన్ అమలు ద్వారా దేశవ్యాప్తంగా ఓబీసీ వర్గాలకు వచ్చిన మార్పులను గుర్తుచేశారు.ఇంకా ఓబీసీలకు పూర్తి స్థాయి న్యాయం జరగాల్సి ఉందని పేర్కొన్నారు. ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ సంకల్పించిందని, తెలంగాణలో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ దిశగా కమిషన్లు ఏర్పాటు చేసి, అసెంబ్లీ ద్వారా చట్టపరమైన ప్రక్రియలను ప్రారంభించిన విషయాన్ని ఆయన వివరించారు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వం ఈ ప్రక్రియను అడ్డుకుంటోందని విమర్శించారు. ఓబీసీలకు హక్కుగా రావాల్సిన వాటాను ఇప్పటివరకు చట్టబద్ధం చేయడంలో విఫలమైందని పేర్కొన్నారు.ఇది భిక్ష కాదని, ఓబీసిల హక్కు అని స్పష్టం చేశారు. రాష్ట్ర సాధనలో ప్రజలు వ్యూహాత్మకంగా ఓటు వేసి తమ వాణిని ఢిల్లీకి వినిపించినట్లే, దేశస్థాయిలో ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పార్లమెంట్‌లో చట్టాలు చేసే అధికారాన్ని ఎవరికిస్తామో అది కీలకమని పేర్కొన్నారు. ఓటు ద్వారా సరైన ప్రభుత్వాన్ని ఎన్నుకుంటేనే ఓబీసీల లక్ష్యాలు నెరవేరుతాయని స్పష్టం చేశారు. ఇది సరైన సమయమని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన విధానంతో ముందుకు వస్తోందని, దేశ స్థాయిలో అధికారం దక్కితే ఓబీసీల హక్కులను చట్టబద్ధం చేస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నగర్ మేయర్ గుమ్మాల మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు యాదవ్, జిల్లా గొర్ల కాపరులు సంఘం అధ్యక్షులు శాంతయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, అజ్మత్ అలి, శ్రీనివాస్ యాదవ్, రమేష్ యాదవ్, టంకర కృష్ణయ్య యాదవ్, నగర్ కార్పొరేటర్లు పెద్ద గొల్ల నర్సింహులు, రమేష్ రెడ్డి, జ్యోతి, ఉమర్ కొత్వాల్, అనుప ఆంజనేయులు, నాయకులు రఘురామి రెడ్డి, లీడర్ రఘు, చందు యాదవ్, మోయిజ్ పాల్గొన్నారు..

చీరలు పంపిణీ చేస్తున్న మేయర్. డిప్యూటీ మేయర్

మహిళా సంక్షేమానికి పెద్ద పీట

విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మేయర్, డిప్యూటీ మేయర్‌తో కలిసి ఇందిరమ్మ చీరల పంపిణీ

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త: మహిళా సంక్షేమానికి కాంగ్రెస్‌ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని విప్ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌గా ఆవిర్భవించిన తర్వాత చేపట్టిన "ఇందిరమ్మ చీరల పంపిణీ" - మిగతా4లో..

ప్రభుత్వ పాఠశాలలోనే ఉత్తమ విద్య:ఆర్జెడి సోమిరెడ్డి

విద్యార్థులకు ఆంగ్ల నిఘంటువులను అందజేస్తున్న ఆర్జెడి

చిన్నచింతకుంట,ఏప్రిల్ 13 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలోని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ఉత్తమ విద్య అందిస్తున్నామని విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ , ఓపెన్ స్కూల్ అసిస్టెంట్ డైరెక్టర్ సోమిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని లాల్‌కోట జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. గతంలో కంటే ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు ఎంతో అభివృద్ధి చెందాయని, మండలంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలను విధిగా పరిశీలించి ఆయా పాఠశాలల అభివృద్ధికై ప్రత్యేక కృషిచేస్తున్న ఎంఈఓ మురళికృష్ణ ఆదర్శంగా పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఎన్నో సౌకర్యాలు కల్పిస్తూ చక్కటి విద్యా బోధన అందిస్తూ విద్యార్థులు ఉన్నతంగా ఎదిగేందుకు దోహద పడుతుందన్నారు. పాఠశాలలోని న్యూట్రి గార్డెన్, గణిత ప్రయోగశాల, ఆస్ట్రో ల్యాబ్‌లను పరిశీలించి ఎంఈఓ, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. తన సొంత ఖర్చులతో ఆంగ్ల నిఘంటువులను విద్యార్థులకు అందించారు. ఈ వేసవిలో ఆంగ్ల నిఘంటువును సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.ప్రభుత్వపాఠశాలల విద్యార్థులకు చేయూత అందిస్తున్న ఆర్జెడిని ఎంఈఓ, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీడీవో ధనుంజయ్ గౌడ్

కోయిలకొండ ఏప్రిల్ 13, ప్రభాతవార్త : వరి కొనుగోలు కేంద్రాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి ధనుంజయ గౌడ్ అన్నారు. సోమవారం కోయిలకొండ మండలంలో ని వీరంపల్లి గ్రామంలో, గ్రామ సర్పంచ్ ఎం విజయలక్ష్మి వెంకట రాములు గౌడ్, మండల ఐకెపి ఎపిఎం వనజ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై విద్యాసాగర్ గౌడ్ లతో కలసి వరి కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు చెంతకే వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి పండించిన ధాన్యాన్ని బయటకు తీసుకెళ్లి మోసపోవద్దన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబెట్టి వరి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని ఎంపీడీవో సూచించారు. ప్రభుత్వం నుంచి నేరుగా రైతు ఖాతాల్లోకి డబ్బులు పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీ నరేష్, పంచాయతీ కార్యదర్శి నందకిషోర్, గ్రామ పెద్దలు మాలే పెద్ద వెంకటయ్య గౌడ్, కృష్ణయ్య గౌడ్, ఎస్ వెంకటయ్య గౌడ్, ఎస్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో మెరిసిన ఆణిముత్యం

977 మార్కులతో కళాశాల టాపర్‌గా సనయ్యా

నర్వ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ ఫస్టియర్ సెకండియర్ ఫలి తాలు విడుదలయ్యాయి.విద్యార్థులను ఆయా కళాశాలల అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.కాగా ఈ ఫలితాలలో ఎందరో పేదింటి ఆణిముత్యాలు సైతం ప్రతిభ కనబరిచి ఉత్తమ మార్కులు సాధించి తమ తల్లిదండ్రులు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సత్తా చాటారు.నారాయణపేట జిల్లా నర్వ మండలం రాయికోడ్ గ్రామానికి చెందిన సమయ్యా అనే ఇంటర్ విద్యార్థిని ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 977 మార్కులతో కళాశాలలో మొదటి ర్యాంకును సాధించి మక్తల్ లోని తెలంగాణ మైనారిటీ కళాశాల టాపర్ గా నిలిచింది.సనయ్యా తండ్రి అన్వర్ పాషా రాయికోడ్ గ్రామంలో ఓ చిన్న కిరాణదుకాణంను నిర్వహిస్తూ రాణిస్తున్నారు.సనయ్యా పదవ తరగతి పరీక్షల్లో సైతం 9.7 గ్రేడ్ పాయింట్లను సాధించి ఉత్తమ ర్యాంక్ ను సాధించింది. ఇంటర్ లో ఉత్తమ మార్కులను సాధించి కళాశాల టాపర్ గా నిలిచినందుకు సనయ్యాను ఉపాధ్యాయులు, తోటివిద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

పోషక ఆహార పదార్థాలతో ఆరోగ్యం పదిలం

అచ్చంపేట, ఏప్రిల్,13 ప్రభాతవార్త: పోషకరమైన ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యం పదిలంగా ఉంటుందని అంగన్‌వాడీ నిర్వహకురాలు పద్మ సూచించారు.సోమవారం పట్టణంలో అంగన్‌వాడి పదవ సెంటర్లో పోషక ఆహారాలపై గర్భిణీలకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ పోషన్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పట్టణ పదవ సెంటర్ లో పోషక ఆహార ప్రదర్శన ఆరోగ్యకరమైన చిరుధాన్యాలు కూరల వంటకాల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ప్రదర్శనలో పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని ఆకుకూరలతో వంటల ప్రదర్శన నిర్వహించి గర్భిణీ స్త్రీలకు బాలింతలకు చిన్నారులకు పలు సూచనలు తెలియజేయడం జరిగిందన్నారు.తల్లి పిల్లలు ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండి ఆరోగ్యకరమైన దేశంగా ఉండాలని వంటల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పది పరీక్షలు

చిన్నచింతకుంట,ఏప్రిల్13 ప్రభాతవార్త : పదో తరగతి పరీక్షలు సోమవారంతో ప్రశాంతంగా ముగిశాయి. మార్చి 14న ప్రారంభమైన పది పరీక్షలు సోమవారంతో పరీక్షలు ముగిశాయి. .ఈవిద్యాసంవత్సరంలో ఇంటర్‌లో చేరేందుకు విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగా ఉన్నా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని కళాశాల ప్రిన్సిపల్ ఊర్మిళ కోరుతున్నారు. గతంలో మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవ డంతో సుదూర ప్రాంతాలకు వెళ్లి జూనియర్ కళాశాలలో ఆసక్తి ఉన్న విద్యార్థులు చేరేవారు. పేద విద్యార్థులు చదువుపై ఆసక్తి ఉన్న ఆర్థికంగా లేకపోవడంతో ఇంటి పనులకు పరిమితమయ్యేవారు. గత రెండు సంవత్సరాలుగా మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు కావడం పేద విద్యార్థులకు ఒక వరం లాంటిదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పది పరీక్షల్లో మంచి మార్కులు సాధిస్తే ఇంటర్ లో మంచి ఫలితాలు సాధించవచ్చు. ఇంటర్ చదువులపై ఆసక్తి ఉన్న విద్యార్థులు స్థానికంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికలకు కస్తూర్బా గాంధీ పాఠశాలలో చేరవచ్చు.

జాతీయ రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన

గ్రామసభలో మాట్లాడుతున్న ఎస్సై పి.శ్రీనివాసులు

కెటిదొడ్డి ఏప్రిల్ 13, ప్రభాతవార్త: రోడ్డు భద్రత మన అందరి బాధ్యత" పై సందేశంతో అవగాహన కార్యక్రమాన్ని కెటిదొడ్డి మండల పరిధిలోని అన్ని గ్రామాల గ్రామ సభలో "99" రోజులు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంగా పోలీసుశాఖ అధ్వర్యంలో నిర్వహించిన "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై పి. శ్రీనివాసులు మాట్లాడు తూ.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానంగా హెల్మెట్‌యొక్క ఉపయోగం,బ్లాక్‌స్పాట్ అవగాహన, కారు సీట్ బెల్టుల వినియోగం,వాహనం నడుపుతూ మొబైల్‌ఫోన్ వినియోగం నివారణ,మద్యం సేవించి వాహనం నడపడం,రాంగ్‌రూట్ డ్రైవింగ్,రెడ్‌సిగ్నల్ జంపింగ్,ఆటో ఫైలటింగ్,మైనర్ డ్రైవింగ్,అతివేగం, ట్రిపుల్ రైడింగ్,అలాగే వీటికి సంబంధించిన చట్టపరమైన శిక్షలుపై విస్తృతంగా అవగాహన కల్పించబడింది.రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన మానవప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, సురక్షిత డ్రైవింగ్ అలవాట్లను అవలంబించాలని ప్రజలకు సూచించారు.ఈకార్యక్రమంలో గ్రామసర్పంచులు, ఉపసర్పంచ్ పోలీసు సిబ్బంది , పంచాయతీసిబ్బంది,రెవెన్యూ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు యువత, స్థానిక పెద్దలు, ఆటో డ్రైవర్లు, ప్రయాణికులు, ద్విచక్ర వాహనదా రులు,పాదచారులు పాల్గొన్నారు.

ప్రగతి స్పిన్నింగ్ మిల్లు వారి సహకారంతో చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రం ప్రారంభిస్తున్న గ్రామ సర్పంచ్ దశరథ రెడ్డి, స్థానిక ఎస్సై శ్రీనివాస్

అడ్డాకుల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : మండల కేంద్రంలో ప్రగతి స్పిన్నింగ్ మిల్ యజమాని వారి సహకారంతో చలివేంద్రం సోమవారం నాడు గ్రామ సర్పంచ్ దశరథ రెడ్డి స్థానిక ఎస్సై శ్రీనివాస్ చలివేంద్రమును ప్రారంభించారు. ప్రతి సంవత్సరం ప్రగతి స్పిన్నింగ్ మిల్ యజమాన్యం వారు చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే అడ్డాకుల బస్టాండ్ నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రజలకు తీవ్రమైన ఎండల నుండి దాహార్తి తీర్చేందుకు బస్టాండ్ ఆవరణలో చల్లని నీరు అందించే చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రగతి మిల్లు యజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ దశరథ రెడ్డి స్థానిక ఎస్సై శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సరస్వతి, ఉప సర్పంచ్ సాయి కుమార్, గంగుల విజయమోహన్ రెడ్డి, వేగనాద్, జితేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మహేష్ యాదవ్, సతీష్, ప్రగతి యజమాన్యం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల ఎన్నో ఏళ్ల కల ప్రజాపాలనతో నెరవేరింది

నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ఇందిరమ్మ రాజ్యం ఏర్పడింది

కెటిదొడ్డి లో మొట్టమొదటి ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన గద్వాల ఎమ్మెల్యే

నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

కెటిదొడ్డి ఏప్రిల్ 13,ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండలం కేంద్రంలో మొట్టమొదటి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేశారు.ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. కెటిదొడ్డి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లలో కె.టి దొడ్డి గ్రామానికి చెందిన శంకరమ్మ భర్త గువ్వలదిన్నె వీరన్న కె.టి దొడ్డి మంజూరు చేయడం జరిగింది. నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది. నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కానుకను అందజేశారు. ఎమ్మెల్యే కి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ....

నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.ప్రజా పాలనలో భాగంగా గద్వాల నియోజకవర్గంలో కె. టి దొడ్డి మండలం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం జరిగింది. నేడు ఇల్లు పూర్తి నిర్మాణం చేసుకొని ప్రారంభించుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగింది. దాదాపుగా 1500 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి.ఈఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డితో సాధ్యమైనది అని పేర్కొన్నారు. ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దు త్వరలో రెండో విడత లో అర్హులైన లబ్ధిదారులుకు మంజూరయే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డికి గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది. మేము ఎల్లప్పుడూ సీఎంకి మంత్రికి మా ఎమ్మెల్యేకి రుణపడి ఉంటామని వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ ఛైర్మెన్ హనుమంతు, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి,నాయకులు ఉరుకుంద,కొండన్న,బి.గోవిందు, వార్డు సభ్యులు బి.జంగిలప్ప,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అరైవ్ అలైవ్‌తో రోడ్డు ప్రమాదాల కట్టడి

హెల్మెట్లు సెట్ బెల్టు తప్పనిసరి : ఎస్పీ జానకి

అరైవ్ అలైవ్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్పీ జానకి

నవాబుపేట,ఏప్రిల్ 13 ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహనతో రోడ్డు ప్రమాదాలను అన్ని శాఖల అధికారులు బాధ్యతగా భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ డి.జానకి ఎస్సై విక్రం సూచించారు. సోమవారం మండల పరిధిలోని రుద్రారం రైతు వేదికలో నిర్వహించిన అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు.ఈనెల 13నుంచి 18వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ స్థాయి ప్రజలు, విద్యార్థులు, యువతను చైతన్యవంతం చేయాలనీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాల పై మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలకు ప్రజలు, వాహనదారులు భాగస్వాములు కావాలని కోరారు. రుద్రారం సర్పంచ్ రవీందర్ మాట్లాడుతూ కుటుంబ భద్రత కూడా ముఖ్యమని హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయకూడదని వీలైనంత త్వరగా గ్రామ యువకులకు లైసెన్సులు తీసుకునే దిశగా కృషి చేస్తానని రుద్రారం గ్రామ యువకులకు తన శక్తి మీద హెల్మెట్లు ఎస్సై విక్రం సమక్షంలో అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రోడ్డు నియమాల పోస్టరును ఆవిష్కరించారు.ఎస్ఐ విక్రమ్ మాట్లాడుతూ స్వీయ తప్పిదాల వలన రోడ్డు ప్రమాదాలలో ప్రతిఏడాది ఎంతోమంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు.హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలను ప్రతి ఒక్కరూ పాటిస్తే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. రోడ్డు భద్రతా నియమాలను స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే ఎదుటి వారి ప్రాణాలతో పాటు, మన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విక్రంతోపాటు, బస్ డిపో యాజమాన్యం అశోక్, ఆర్టీవో అధికారి రఘుకుమార్, పలు గ్రామ సర్పంచులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమాలతో ప్రమాదాలను నివారించవచ్చు: జిల్లా ఎస్పీ

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ టీ. శ్రీనివాసరావు

ఎర్రవల్లి ఏప్రిల్13, ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నియమాలను పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చునని జిల్లా ఎస్పీ టీ. శ్రీనివాసరావు సోమవారము ఎర్రవల్లి మండల కేంద్రం గ్రామ సభలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా వాహనదారులకు గ్రామస్తులకు తెలిపారు. ఎర్రవల్లి గ్రామం గుండా జాతీయ రహదారి ఎన్‌ఎచ్ 44 రహదారి వెళ్లడం వల్ల రోడ్డు భద్రతకు ప్రత్యేక ప్రాముఖ్యత అవసరమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన రోడ్డు సేఫ్టీ కమిటీ సభ్యులను పరిచయం చేస్తూ వారి పాత్రను వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజు 70 నుంచి 80 వరకు రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అందులో 20 నుంచి 30 మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళనకర వాస్తవాన్ని వెల్లడించారు. ఈ ప్రమాదాలకు ప్రధాన కారణం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం అని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఇద్దరికీ మాత్రమే అనుమతించిన ద్విచక్ర వాహనము ముగ్గురు, నలుగురు ప్రయాణించడం ప్రమాదకరమని హెచ్చరించారు. ఫోర్ వీలర్ ప్రయాణికులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించి పరిమిత వేగంతో ప్రయాణించాలని సూచించారు. మన గ్రామంలో ఒక్క ప్రమాదం కూడా జరగకూడదు అంటే ప్రతి ఒక్కరూ ఈ నియమాలను కచ్చితంగా పాటించాలి అని ఎస్పి పిలుపునిచ్చారు. అనంతరం గద్వాల డిఎస్పి వై. మొగిలయ్య గ్రామసభలో ఉన్న వారితో భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్, ఇటిక్యాల ఎస్సై రవి, ఎర్రవల్లి సర్పంచ్ అనిత కృష్ణ సాగర్, ఉప సర్పంచ్ మద్దిలేటి గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు

- 99.80 శాతం హాజరు నమోదు
- మే నెలలో ఫలితాలు విడుదల,
- జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్

డీఈఓ ఏ.రమేష్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త: విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారంతో జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయని జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) ఏ.రమేష్ కుమార్ తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారని ఆయన వెల్లడించారు. జిల్లాలో మొత్తం 10,658 మంది విద్యార్థులు పరీక్షలకు నమోదు చేసుకోగా, అందులో 10,637మంది హాజరయ్యారు. కేవలం 21 మంది విద్యార్థులు మాత్రమే గైర్హాజరయ్యారని, దీంతో 99.80 శాతం హాజరు నమోదైందని డీఈఓ పేర్కొన్నారు. ఈ స్థాయి హాజరు శాతం జిల్లా విద్యార్థుల పట్టుదల, తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల కృషిని ప్రతిబింబిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 60 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షలను నిర్వహించారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సదుపాయాలు కల్పించినట్లు అధికారులు తెలిపారు. విద్యార్థుల భద్రత, ప్రశాంత వాతావరణం కోసం పోలీస్ శాఖ సహకారంతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. మార్చి 14 నుంచి ఏప్రిల్ 13 వరకు కొనసాగిన ఈ పరీక్షలు సజావుగా పూర్తయ్యాయి. చివరి రోజైన సోమవారం నిర్వహించిన సోషల్ స్టడీస్ పరీక్షతో పదో తరగతి పరీక్షలు ముగిశాయి. పరీక్షలు పూర్తి కాగానే విద్యార్థులు ఆనందంతో కేరింతలు కొడుతూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కొంతమంది విద్యార్థులు తమ స్నేహితులతో కలిసి ఫోటోలు దిగుతూ ఈ క్షణాలను గుర్తుండిపోయేలా చేసుకున్నారు. పరీక్షల నిర్వహణలో భాగస్వామ్యమైన సిబ్బందికి డీఈఓ కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి సహకరించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కూడా అభినందనలు తెలిపారు. ఇక పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలను మే నెలలో విడుదల కానున్నట్లు డిఇఓ వెల్లడించారు. ఫలితాల విడుదల అనంతరం ఉన్నత విద్యలో అడుగు పెట్టేందుకు విద్యార్థులు సన్నద్ధంగా ఉండాలని డిఇఓ తెలిపారు.లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పదో తరగతి మూల్యాంకన కేంద్రాన్ని రాష్ట్ర అధికారులు తనిఖీ చేసినట్లు డీఈఓ తెలిపారు.

ఆలయ అభివృద్ధికి ఉదారత చాటుకున్న దాతలు

బంధం వారి బంధువులను సన్మానిస్తున్న గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు,ఆలయ కమిటీ సభ్యులు

ఉప్పునుంతల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉప్పునుంతల శ్రీ కేదారేశ్వర ఆలయ అభివృద్ధికి బంధం వారి కుటుంబ సభ్యులు, విశ్రాంత ఉద్యోగి బంధం బాల లక్ష్మయ్య గుప్తా ఉదారతతో రూ. లక్ష రూపాయలు గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు,అలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ స్వగ్రామమైన ఉప్పునుంతల ఆలయ అభివృద్ధికి తమ కుటుంబ సభ్యుల సూచనల మేరకు తమ వంతు ఆర్థిక సహకారం అందించడం జరిగిందని విశ్రాంత ఉద్యోగి బాల్ లక్ష్మయ్య అన్నారు.ఆలయ అభివృద్ధి నిరంతరం సహకారం అందిస్తామని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బంధం వారి కుటుంబ సభ్యులు విశ్రాంత ఉద్యోగులు డా. బాల్ నారాయణ, బంధం బాల్ లక్ష్మయ్య, బంధం విశ్వేశ్వర్(రాజు), బంధం బాల్ నారాయణ తోటి మిత్రులు పాపి శెట్టి బాల్ చంద్రయ్యను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు, కొత్త పెద్ద జంగిరెడ్డి,పాపి శెట్టి కుమారస్వామి, శ్రీనివాస్ శర్మ, శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ డైరెక్టర్ బొల్లె లక్ష్మయ్య, బంధం బాలకృష్ణ లు ఉన్నారు.

నేడు అవార్డు అందుకోనున్న వడ్ల నిత్య

దేవరకద్ర, ఏప్రిల్ 13 ప్రభాతవార్త: దేవరకద్ర పట్టణానికి చెందిన జర్నలిస్టుల సంఘం మండల గౌరవ అధ్యక్షుడు వడ్ల రమేష్ చారి,మాధురి దంపతుల కూతురు వడ్ల నిత్య మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సంస్కార విద్యాలయంలో 8వ తరగతి చదువుతున్న వి.నిత్య ఈ అభ్యాస అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్టులో రాష్ట్ర స్థాయిపోటీల్లో రాష్ట్రస్థాయి రెండోర్యాంకు సాధించిన నిత్యకు హైదరాబాద్‌లో మంగళవారం ఉదయం 11 గంటలకు భారతీయ విద్యా భవన్ ఆడిటోరియంలో అవార్డు అందుకోనున్నట్లు పాఠశాల సిబ్బంది తెలిపారు. దీంతో పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ఆమెను అభినందించారు.

పోలేన్ చెరువులో అక్రమ తవ్వకాలు

నిలిపివేయాలని సర్పంచ్‌కు మత్స్యకారుల వినతి

ఉప్పునుంతల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామసమీపంలో ఉన్న పోలెన్ చెరువులో పెద్దిరెడ్డి బుషిరెడ్డి శిఖంలో అక్రమంగా తవ్వకాలు చేపట్టారని, వెంటనేతవ్వకాలను నిలిపివేయాలని మత్స్యకారులు గ్రామసర్పంచ్ చింతగాళ్ళ శ్రీనివాసులు,పంచాయతీ కార్యదర్శి వెంకటేష్‌కు వినతి పత్రం అందజేశారు. మత్స్యకారులు చేపలు పెంచకుండా పోలెన్ చెరువు దెబ్బతినే విధంగా చెరువులో భారీ ఎత్తున తవ్వకాలు చేపట్టారని చెరువు ప్రమాద స్థాయికి చేరుకుందని మత్స్యకారులు వినతి పత్రంలో పేర్కొన్నారు. సత్వరమే స్పందించి పోలెన్ చెరువులో తవ్వకాలు జరిపిన పెద్దిరెడ్డి బుషిరెడ్డి పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

జూనియర్ కళాశాల విద్యార్థుల హవా

చిన్నచింతకుంట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపిసి ఇంగ్లీష్ మీడియం విభాగంలో నౌరిన్ జహాన్ 1000 మార్కుల గాను 982 , బైపిసి విభాగంలో ప్రజ్ఞ 944 మార్కులు సాధించారు.ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ 470 మార్కుల గాను 417 , బైపిసిలో దీపిక 440 మార్కులకు 403, సీఈసీలో 500 మార్కులకు ఎస్.అంజలి 422 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో 71 శాతం, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 70 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ఊర్మిళ తెలిపారు.

మద్దూరులో కోఆప్షన్ ఎన్నికలు ముగింపు

నలుగురు సభ్యుల విజయం

మద్దూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త: మద్దూరు పురపాలక సంఘంలో కోఆప్షన్ సభ్యుల ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ ఎన్నికల్లో మైనార్టీ వర్గం నుంచి మహ్మద్ యాసిన్, హబీబా బేగం విజయం సాధించారు.అలాగే రెండో వర్గం నుంచి కూనే విజయలక్ష్మి, కొత్తూరు యాదవ రెడ్డి ఎన్నికైనట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు.ఎన్నికైన సభ్యులు పట్టణ అభివృద్ధికి కృషి చేస్తారని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో కీలక పాత్ర పోషించాలని ఆయన పేర్కొన్నారు.

ఎంపి డికె అరుణమ్మ నాయకత్వంలో

మహిళలచే కృతజ్ఞత పాదయాత్ర

భారతీయ జనతా పార్టీ పండిత్ దీన్ దయాల్ మహా అభియాన్ 2026 ఉపాధ్యాయ ప్రశిక్షణ

జడ్చర్ల ,ఏప్రిల్ 13,ప్రభాతవార్త: మండల ప్రశిక్షణ శిబిరం జడ్చర్ల రూరల్ మండల్ ఏఎస్ఆర్‌గార్డెన్‌లో కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశం పెట్టి ఈ నెల 16 తారీకు నాడు మహిళా బిల్లు ఆమోదింపచేస్తున్న సందర్భంగా మోడీకి సోమవారం జరిగిన జడ్చర్ల ప్రశిక్షణ శిబిరంలో ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ రేపు మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో అరుణమ్మ నాయకత్వంలో పెద్ద ఎత్తున మహిళలచే కృతజ్ఞత పాదయాత్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మహిళా తల్లులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క మహిళా బిల్లు ఆమోదింప చేస్తున్న సందర్భంగా నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేయాలని జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో పద్మజా రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రాములు,ప్రభాకర్‌రెడ్డి,బాలత్రిపుర సుందరి ,ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, అంజయ్య ,రమేష్ ,రాజేశ్వర్, మండల అధ్యక్షులు యాట రామకృష్ణ ,ఆనందు, గోపాల్ నాయక్, లక్ష్మీనారాయణ , బిజెపి నాయకులు, సాహితీ రెడ్డి, నాగరాజు, నవీను, వెంకట్, నరేష్, అంజలి తదితరులు పాల్గొన్నారు.

వాగ్దేవి విద్యార్థులను అభినందించిన విప్ యెన్నం, మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్

వాగ్దేవి విద్యార్థులకు విప్ యెన్నం అభినందన

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త : ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన వాగ్దేవి జూనియర్ కాలేజ్ విద్యార్థులకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించి, మన ప్రాంతానికి గర్వకారణంగా నిలిచిన విద్యార్థులను, వారికి వెన్నుముకగా నిలిచిన అధ్యాపక బృందాన్ని మనస్ఫూర్తిగా అభినందించారు. ముమ్ముందు మరింత అద్భుత ఫలితాలు సాధించి ఈ ప్రాంతానికి మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

రోడ్డు భద్రత కమిటీ ఏర్పాటు

మద్దూర్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త: అర్రైవ్ అలైవ్ కార్యక్రమం 4వ దశలో భాగంగా మద్దూర్ మండలం ఖాజీపూర్ గ్రామంలో ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సభ నిర్వహించి రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయప్ప, ఉప సర్పంచ్ భీమమ్మ, పంచాయతీ సెక్రటరీ ఎండి షాజిల్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, వేగ పరిమితులు పాటించాలని ఎస్సై సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ముఖ్యమని తెలిపారు. గ్రామంలో రోడ్డు భద్రతపై పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా "రోడ్డు భద్రత కమిటీ"ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీ గ్రామస్థులతో కలిసి రోడ్డు నియమాల అమలుకు చర్యలు తీసుకుంటుందని వివరించారు.

రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన

అడ్డాకుల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : రోడ్డు భద్రత మీ భద్రత మా లక్ష్యంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా సోమవారం నాడు మండల పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన స్థానిక ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ వారు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ రోడ్డు ప్రమాదాలపై నివారణకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ వాహనాలు తగినంత వేగం పాటిస్తూ సురక్షితంగా గమ్యాలు చేరుకోవాలని సూచించారు. అనంతరం రోడ్డు భద్రత నియమ నిబంధనలు భాగంగా యాక్సిడెంట్ ఫస్ట్ రెస్పాండెంట్ కమిటీ, విలేజి రోడ్ సేఫ్టీ కమిటీలను నియమించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, మండల అధికారులు, మండల పార్టీ నాయకులు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టొద్దు

గద్వాల ఏప్రిల్13, ప్రభాతవార్త: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, దరఖాస్తులు పెండింగ్ లో పెట్టొద్దని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులకు ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 114 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డిఓ శ్రీనివాసరావుకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా ఇట్టి ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డిఓ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

కొల్లాపూర్,ఏప్రిల్ 13 ప్రభాతవార్త: కొల్లాపూర్ నియోజకవర్గంలోని మండల కేంద్రాలలో పదోవ తరగతి పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో, ఏలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి పేపర్‌కు మండల ఎంఈఓ ఇమన్యుయల్ పర్యవేక్షణలో ప్రతిరోజు స్క్వాడ్ ల పరంపరలో పదవ తరగతి పరీక్షలు ఆబ్సెంటీస్ ఎవరు లేకుండా సాఫీగా జరిగాయి. కొల్లాపూర్ మండల కేంద్రంలో ఎస్ఎస్సి పరీక్ష కేంద్రాల వివరాలు. ఆర్ఐడి ప్రభుత్వ పాఠశాలలో 158/158 విద్యార్థులు , జిల్లా పరిషత్ హై స్కూల్‌గాంధీ మెమోరియల్ స్కూల్ లో 220/220 విద్యార్థులు, జిల్లా పరిషత్ హై స్కూల్ గర్ల్స్ స్కూల్‌లో 211/211 విద్యార్థులు, సెంట్ జోసెఫ్ స్కూల్ లో 120/120 విద్యార్థులు పరీక్షలు రాసారు. అలాగే పెంట్లవెల్లి మండలంలో జరిగిన పదవ తరగతి పరీక్ష రెండు సెంటర్లలో జెడ్పిహెచ్ఎస్(బాయ్స్)పెంట్లవెల్లిలో 120/120 విద్యార్థులు హాజరయ్యారు. జటప్రోల్ సెంటర్లో 78/78 హాజరయ్యారు. విద్యార్థులకుఎలాంటి అసౌకర్యం లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులందరూ కూడా పరీక్షలను సక్రమంగా రాసినట్లు ఎంఈఓ పి. ఇమన్యుయల్ తెలిపారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

బిజినేపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త: మండల కేంద్రంతో పాటు పాలెం మంగనూరు వట్టెం వడ్డే మాన్ గ్రామాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు వెంకటయ్య, రాము, జయప్రకాష్ జిల్లా కలెక్టర్ ను వినతిపత్రంలో కోరారు. ఉమ్మడి జిల్లాలోని అతిపెద్ద విస్తీర్ణం కలిగిన మండలంలో యాసంగి లో పెద్ద మొత్తంలో మొక్కజొన్న పంట సాగు చేసినట్లు తెలిపారు. కేవలం మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రం ఉండడంతో ఆయా గ్రామాల రైతులు చేతికొచ్చిన మొక్కజొన్న పంటను మండల కేంద్రానికి తీసుకురావడానికి వేల రూపాయల ఖర్చు చేయాల్సి వస్తుందని వివరించారు. ఇదే అదునుగా ఆయాగ్రామాల్లో దళారులు రైతులను తూకాల్లో మోసం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని వివరించారు. ప్రభుత్వం వెంటనే పాలెం, వడ్డేమాన్, వట్టెం,మంగనూరు గ్రామాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల కష్టాలను తీర్చాలని కోరారు.

గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ విరమించుకోవాలని కలెక్టర్‌కు వినతి

రేవల్లి, ఏప్రిల్13 ప్రభాతవార్త: గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ ప్రతిపాదనలు విరమించు కోవాలని ప్రజా అభిప్రాయ సేకరణకు వస్తే ఆందోళన ఉధృతం అవుతుందని తెలియజేస్తూ కలెక్టర్ ఆదర్శ సురభి నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ సర్పంచ్ రమేష్‌గొల్లపల్లి చీర్కపల్లి ప్రాంతంలో ప్రభుత్వం, ఎమ్మెల్యే కొత్తగా ఏర్పాటు చేయబోయే రిజర్వాయర్ విరమించుకోవాలని 102 రోజులుగా మా 6 గ్రామాల రైతులు, ప్రజలు శాంతియుత నిరసన దీక్ష చేస్తూ మీకు విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఈ రిజర్వాయర్ ద్వారా మా 6 (చెన్నారం, గొల్లపల్లి, చీర్కపల్లి, రేవల్లి, తల్పునూర్, తల్పునూర్ తండా) గ్రామాల రైతుల వ్యవసాయ భూములు పాక్షికంగా మరియు గొల్లపల్లి, చీర్కపల్లి గ్రామాల వ్యవసాయ భూమి పూర్తిగా కోల్పోయి నిరాశ్రయులు అవుతున్నాం. గత్యంతరం లేక అధికారులకు (వనపర్తి జిల్లా కలెక్టర్, జిల్లెల చిన్నారెడ్డి, ఇరిగేషన్ ప్రిన్సిపాల్ సెక్రటరీ, జిల్లా స్థాయి వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. వనపర్తి నియోజకవర్గానికి నీళ్ల ఇవ్వాలన్న సంకల్పం చాలా గొప్పది కానీ మనకు మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ప్యాకేజీ29 ద్వారా సాగునీరు పుష్కలంగా వస్తున్నాయి. కానీ మాకుఉన్న కాలువలు (డి5మరియు డి8) జమ్ము చెట్లతో పేరుకుపోయాయి వాటిని శుభ్రం చేస్తే వనపర్తి నియోజకవర్గం కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో ఉన్నా రైతులకు అరుగాలానికి సరిపడ నీళ్ళు వస్తాయి ప్రస్తుతం రైతులం సంవత్సరానికి 3 పంటలు ఈ నీళ్లతోనే పుష్కలంగా పండించుకుంటున్నాం. కేవలం వనపర్తి, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ ప్రాంతాలకు మాత్రమే నీళ్ల వాడుకుంటే కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పేరుకే పరిమితం అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలోచెన్నారం మాజీసర్పంచ్ రమేష్ యాదవ్,గొల్లపల్లి మాజీ సర్పంచ్ సునీల్, నాయకులు అబ్దుల్ మహమూద్, స్వామి, బంకల జాను, లక్ష్మణ్, కిష్టారాజు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాసరావు

లింగాల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : రైతుల సంక్షేమ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని తాము పండించిన పంటను అమ్ముకొని మద్దతు ధర రూ. 2400 పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నారాయణ గౌడ్, టౌన్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, అచ్చంపేట మార్కెట్ యార్డ్ కమిటీ మెంబర్ ముక్తార్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు వ్యవసాయ అధికారి అనిల్ పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రంగినేని శ్రీనివాసరావు

హెల్మెట్ లేకుండా కలెక్టరేట్ కు రావొద్దు

■ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అధికారులు

గద్వాల ఏప్రిల్ 13, ప్రభాతవార్త: కలెక్టరేట్‌లో పనిచేసే ఆయా శాఖల అధికారులు, సిబ్బంది ద్విచక్ర వాహనంపై హెల్మెట్ లేకుండా రావొద్దని, కారులో వచ్చే వాళ్ళు సీటు బెల్ట్ పెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అర్రైవ్ అలైవ్ వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వారం రోజులపాటు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం లో అన్నిశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే పిఎం ఇంటర్న్‌షిప్ పథకానికి 18 నుంచి 25 సంవత్సరాల లోపు డిప్లొమా లేదా డిగ్రీ చదివిన యువత అర్హులని చెప్పారు. ముఖ్యమైన కంపెనీలలో నెలకు రూ.9000 ఆర్థిక సహాయం పొందుతూ, సంబంధిత అంశాల్లో నైపుణ్యాలు నేర్చుకోవచ్చన్నారు. ఈ పథకాన్ని జిల్లా యువత సద్వినియోగం చేసుకునేలా సంబంధిత శాఖల అధికారులు సహకరించాలన్నారు. ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 13 నుంచి 18 వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రవాణా, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అర్రైవ్ అలైవ్ కార్యక్రమంపై ముద్రించిన కరపత్రాలను కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి విడుదల చేశారు. అలాగే పీఎం ఇంటర్న్‌షిప్ పథకానికి సంబంధించిన గోడ పత్రికలను కూడా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ఆర్టీవో వెంకటేశ్వరరావు, పలువురు జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల పహారా మధ్య కోఆప్షన్ ఎన్నిక

◆ ఎక్స్ అఫీషియల్ ఓటు వినియోగించుకున్న మంత్రి వాకిటి శ్రీహరి ◆ కాంగ్రెస్ 2, సిపిఎం 2 దక్కించుకున్న కోఆప్షన్లు

మున్సిపల్ కోఆప్షన్ ఎన్నికలలో ఎక్స్ అఫీషియల్ ఓటును వినియోగించుకుంటున్న మంత్రి వాకిటి శ్రీహరి

అమరచింత ఏప్రిల్ 13,ప్రభాతవార్త: అమరచింత మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కో ఆప్షన్ ఎన్నిక పోలీసుల పహార మధ్య ఎన్నికలు నిర్వహించారు. అమరచింత మున్సిపల్ 10వార్డులకు గాను కాంగ్రెస్4 సిపిఎం 1 బిజెపి3, టిఆర్ఎస్ 2 విజయం సాధించాయి. కాంగ్రెస్ సిపిఎం మిత్రపక్షంగా 5 బిజెపి, టిఆర్ఎస్5 సమానంగా ఉండడం తో కో ఆప్షన్ ఎన్నికకు రాష్ట్రమంత్రి, వాకిటి శ్రీహరి ఓటు కీలకంగా మారడంతో కో ఆప్షన్ కు జరిగిన ఎన్నికకు వాకిటి శ్రీహరి మద్దతు తెలపడంతో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన తౌఫిక్, మన్నెమ్మ, సిపిఎం పార్టీకి సంబం ధించిన అజయ్, షాజహాన్ బిఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కోఆప్షన్ సభ్యులను మంత్రి వాకిటి శ్రీహరి శాలువా పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ నదీమ్, కోఆప్షన్ ఎన్నికకు వనపర్తి డీఎస్పి, ఆత్మకూరు సిఐ, అమరచింత ఎస్సై ఆధ్వర్యంలో భారీభద్రత ఏర్పాటు చేశారు.

నూతనంగా ఎన్నికైన కో ఆప్షన్లను సన్మానిస్తున్న మంత్రి

రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

వెల్దండ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త: రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు మద్దతు ధర ఇచ్చి ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో సోమవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించిన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను దళారులకు అమ్మి మోసపో కూడదని రైతన్న సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, వారి కోసం రైతుబంధు రైతు బీమాతో పాటు ఎన్నో సదుపాయాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. తలకొండపల్లి, ఆమనగల్, కడ్తాల్, మాడుగుల మండలాలకు చెందినదివ్యాంగుల కోసం 18 మోటార్ సైకిల్‌ను అందించడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం లో అన్ని వర్గాల సంక్షేమం కోసం సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పిసిబి మెంబర్ ఠాగూర్ బాలాజీసింగ్, డిసిసి ఉపాధ్యక్షులు యెన్నం భూపతిరెడ్డి, తహసిల్దార్ కార్తీక్ కుమార్, పిఎసిఎస్ ఇంచార్జ్ శ్రీనివాసులు, ఎంపీడీఓ కృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మోతీలాల్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా సంజీవ్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరికిషన్‌నాయక్, సర్పంచ్‌లు మట్టయాదమ్మ వెంకటయ్యగౌడ్, శీనునాయక్,సామ వెంకటయ్య, లక్ష్మణ స్వామి, గన్యా నాయక్, అన్వర్‌పాషా, మార్కెట్ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ,ఎండి రషీద్, పుల్లయ్య, ఉపసర్పంచ్ శ్రీను ముదిరాజ్, వార్డు సభ్యులువాణి పురుషోత్తంచారి, రమేష్,కిష్టాల్, సిబ్బంది వెంకట్ రెడ్డి, శ్రీనివాసులు, సాయిబాబు తదితరులు ఉన్నారు.

తండాలను ఆదర్శ గ్రామాలుగా మార్చడమే ప్రభుత్వం ధ్యేయం

◆ గిరిజన హితమే సర్కారు అభిమతం

◆ ఎమ్మెల్సీ కుచుకుళ్ల దామోదర్‌రెడ్డి

వెంకటాద్రి ఫంక్షన్ హాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి

బిజినేపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త: గిరిజన తండాలను ఆదర్శ గ్రామాలుగా మార్చడమే ప్రభుత్వాల ప్రధాన ధ్యేయం అని ఎమ్మెల్సీ కుచుకుళ్ల దామోదర్ రెడ్డి అన్నారు. కారుకొండ తండా గ్రామంలో వెంకటాద్రి ఫంక్షన్ హాల్, మంచినీటి ఆర్వో ప్లాంట్ ను ఎమ్మెల్సీ సోమవారం ప్రారంభించారు. ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ వెంకటాద్రి రిజర్వాయర్లో సర్వం కోల్పోయిన గిరిజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. మౌలిక వసతుల కల్పన, రహదారి నిర్మాణం, విద్యా, ఆరోగ్య సదుపాయాల మెరుగుదల, ఉపాధి అవకాశాలను పెంపొందించడం ద్వారా గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో గిరిజన తండాలు సమస్యలకు దూరమై, అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయి అన్నారు. గిరిజన సంక్షేమ పథకాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం కృషి చేస్తామన్నారు. మినరల్ వాటర్ ప్లాంట్‌ని ప్రారంభించిన ఎమ్మెల్సీ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి సొంత నిధులు అందించిన సర్పంచ్ మూడవత్ పట్ని గోపాల్‌నాయక్‌ను అభినందించారు. అనంతరం సర్పంచ్ కుమారుడు మల్లేష్ వివాహ వేడుకలో పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శి పద్మ, డిప్యూటీ సర్పంచ్ ఆంగోత్ రాజు, మాజీ సర్పంచ్ రమణి రాము నాయక్, ఆర్ఆర్ కాలనీ కమిటీ సభ్యులుమూడవత్‌రాములు, రాము, బాదావత్ పాండు, తిరుపతి చంద్యా,దేవుల,లక్ష్మణ్‌వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థినిల ప్రతిభ



విద్యార్థినులను సన్మానిస్తున్న దృశ్యం

కల్వకుర్తి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ గురుకుల కళాశాలలలో ఉచిత భోజనంతో పాటు వసతి కల్పించి నాణ్యమైన విద్యను అందిస్తుంది. ఇటీవల విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో కల్వకుర్తి మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థినిలు రాష్ట్ర జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిప్రభంజనం సృష్టించారు. ఇంటర్మీడియట్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో హరిణి 976, అఖిల 973, పూజా 970 మార్కులు సాధించారు. బైపీసీ ద్వితీయ సంవత్సరంలో సమీరా 991, యాస్మిన్ 986, రాణి 983, సలోమి 974, భవ్య 966 మార్కులు సాధించారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో ప్రణవి 466, నసీహ 462,రుబీనా 461 మార్కులు సాధించారు. బైపీసీ ప్రథమ సంవత్సరం సలేహ 436, సిమా 434, రుమీష 433 మార్కులు సాధించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు, 19వవార్డు కౌన్సిలర్ అభ్యర్థి మొహమ్మద్ సోఫీ సోమవారం మైనార్టీ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్లు నాజియా మక్బూల్, షేక్ ఏజాస్‌లు హాజరై విద్యార్థినులకు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనారిటీ గురుకుల కళాశాల విద్యార్థినిలు రాష్ట్ర జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల ద్వారా నిరుపేద కుటుంబాల బిడ్డలకు నాణ్యమైన విద్యను అందిస్తుందనిఈ అవకాశాలను ప్రతివిద్యార్థిని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నతంగా రాణించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ చంద్రకళ, అధ్యాపకులతో పాటు ఐజేయు జర్నలిస్ట్‌యూనియన్ కల్వకుర్తి మండల అధ్యక్షుడు ఎండి జహీర్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ముక్తాధర్, అఖిల్, రహీం, విద్యార్థినుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పియూ దివ్యాంగ విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణీ చేయాలి



రిజిస్ట్రార్ రమేష్‌బాబుకు వినతి పత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ పియు కార్యదర్శి బత్తిని రాము

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: పాలమూరు యూనివర్సిటీలో దివ్యాంగ విద్యార్థులకు టాబ్స్ పంపిన చేయాలని ఎస్ఎఫ్ఐ పాలమూరు యూనివర్సిటీ ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ రమేష్ బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బత్తినిరాము మాట్లాడుతూ పాలమూరు యూనివర్సిటీలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని నింపుతూ, ఉన్నత విద్యకు సహకారంగా ప్రతి సంవత్సరం యూనివర్సిటీలో అకాడమిక్స్ లో సాంకేతికతను జోడిస్తూ ప్రత్యేకంగా వారిని ప్రోత్సహిస్తూ ప్రతి ఏటా వీరికి ట్యాబ్స్ అందించేవారు అని కానీ గత సంవత్సరం ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు ఎలాంటి ట్యాబ్స్ అందించలేదని దీని ద్వారా వారు చదువులో ఆశించిన స్థాయిలో శాస్త్రీయమైన,సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుకోలేరని వారి క్షేమం కోసం నాణ్యమైన ట్యాబ్స్ ను తక్షణమే అందించి వారి ఉన్నతికై కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు సుధాకర్, దివ్యాంగ విద్యార్థులు మల్లీశ్వర్, రజిత, వినయ్, బద్రినిష, ధరణి పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు

పెద్దమందడి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : పెద్దమందడి మండల కేంద్రంలోని సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు ఎగ్జామినేషన్ అధికారి శాంతయ్య తెలిపారు. మే నెల 14వ తేదీ నుండి ప్రారంభమైన పరీక్షలు ఏప్రిల్ 13వ తేదీ నంది సాయి జిల్లా పరిషత్ పాఠశాల జూనియర్ కళాశాలలో కేంద్రాల్లో మొత్తం విద్యార్థులు 408 విద్యార్థులు గాను ఒకరు గైర్హాజరైనట్లు వారు తెలిపారు పోలీస్ బందోబస్తుతో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు వారు తెలిపారు.

ఘనంగా రోడ్డు భద్రత వారోత్సవాలు

గద్వాల ఏప్రిల్ 13, ప్రభాతవార్త: ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యాచరణలో భాగంగా గద్వాల మండలం బీరెల్లి గ్రామంలో రోడ్డు భద్రతా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ గ్రామసభలో సర్పంచ్ కవితరాధాకృష్ణ రెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాలు లోపు పిల్లలు ఎవరు కూడా రోడ్డుపై బైక్ నడవకూడదన్నారు. అదేవిధంగా 18 సంవత్సరాల పైబడిన వారందరూ ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని బైకులు నడపాలని సూచించడం జరిగింది .బైక్ నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని గ్రామంలో ఉన్న యువకులకు అవగాహన కల్పించారు. ఈ గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి కిష్టన్న ఉప సర్పంచ్ పరుశురాముడు, వార్డు సభ్యులు,అంగన్వాడి కార్యకర్త మాధవి లత,పోలీస్ అధికారి తులసి రెడ్డి,గ్రామ రెవెన్యూ అధికారి వెంకటేష్,గ్రామ పెద్దలురమేష్ నాయుడు,రాధాకృష్ణారెడ్డి, శ్రీరాములు, పోస్ట్ పురుషోత్తం, గ్రామ ప్రజలు ,యువకులు, పెద్ద మొత్తంలో గపాల్గొన్నారు.

గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

చిన్న చింతకుంట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త: గ్లోబల్ స్కూల్‌లో, మండలంలోని లాల్ కోట చౌరస్తాలో గల గ్లోబల్ స్కూల్లో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ పరిపాలనా హోదాల్లో బాధ్యతలు స్వీకరించి తమ నాయకత్వ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌గా ఆకాష్, డీఈఓగా సాత్విక్ కుమార్, ఎంఈఓగా శ్రుతిలు బాధ్యతలు నిర్వర్తించారు. అలాగే హెడ్‌మాస్టర్ మరియు ఉపాధ్యాయులుగా కూడా విద్యార్థులు పాఠ్యాంశాలను బోధిస్తూ చక్కటి ప్రతిభ కనబరిచారు. విద్యార్థుల ఉత్సాహం, క్రమశిక్షణ, నాయకత్వ నైపుణ్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ శ్రీపల్లె జైపాల్‌రెడ్డి హాజరై విద్యార్థులను అభినందించారు. ప్రతిభ కనబరిచిన బాల బాలికలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో బాధ్యతాభావం, నాయకత్వ గుణాలు పెంపొందించడం ప్రధాన ఉద్దేశం అన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపడం సరికాదు : ఎస్ఐ వెంకట్ రెడ్డి

ఉప్పునుంతల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త: వాహన చోదకులు మద్యం సేవించి వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని ఎస్ఐ వెంకట్ రెడ్డి అవగాహన కల్పించారు. సోమవారం మండలంలోని కంసానిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ చీమర్ల లలిత వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమానికి ఎస్ఐ వెంకట్‌రెడ్డి ముఖ్యమంత్రిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనచోదకులు మద్యం సేవించి వాహనాలు నడపడం అతి ప్రమాదకరమని, క్షేమంగా గమ్యానికి చేరుకునే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గ్రామాలలో చాలావరకు మైనార్టీలకు ద్విచక్ర వాహనాలు సరికాదన్నారు. ఎదురుగా వస్తున్నవాహనాలను గమనించి వాహనాలను నడపడం మంచిదని ఎస్ ఐ వివరించారు. మండలంలో ఏ గ్రామంలోనైనా వాహనాలు నడిపి ప్రమాదాలు గురికాలేదని చూపాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకట్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ చీమర్ల లలిత వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది కర్నే లక్ష్మీనారాయణ,ఉప సర్పంచ్ పోల జితేందర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత ప్రమాణాలు ప్రతి ఒక్కరూ పాటించాలి : సీఐ రఘువీర్‌రెడ్డి

వెల్దండ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త: రోడ్డు భద్రత పోలీస్ సూచనలు ప్రతి ఒక్కరూ పాటించాలని వెల్దండ సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా అరైవ్ అలీవ్ క్యాంపెయిన్ 2026 ట్రాఫిక్ రూల్స్ పైన అవగాహన కార్యక్రమం గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా వెల్దండ సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి, ఎస్ఐ కురుమూర్తి పాల్గొని మాట్లాడారు. మైనర్‌బాలురకు వాహనాలు ఇవ్వకూడదని, ప్రతిఒక్కరు తప్పనిసరి హెల్మెట్ వాడాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలుజరగకుండా జాగ్రత పడాలని, వివిధ పనుల పై వాహనములు నడుపువారు క్షేమంగా తిరిగి రావాలని విజ్ఞప్తి చేశారు. ఏదైనా జరగరాని, సంఘటన జరిగితే వారి కుటుంబం పడే బాధ వర్ణనాతీతమనితెలిపారు. ఏ సమస్యలు వచ్చినా పోలీసు వ్యవస్థ అండగా ఉంటుందని తెలిపారు. పోలీసులతో సమన్వయం కోసం గ్రామసభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి గిరి, వార్డు సభ్యులు పాలాది మల్లీశ్వరి రంగనాథం, గుద్దటి కిష్టల్, మసిగుండ్ల వెంకటేష్,పిల్లి దేవేందర్, బాదేపల్లి రమేష్, ఎస్.శేఖర్, రవీందర్‌రెడ్డి, నాయకులు రషీద్,మట్ట భరత్,తిరుపతిరెడ్డి, ముదిగొండరమేష్, మరేపల్లిశ్రీను,పుల్లయ్య,విష్ణు,శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

ధరూర్ ఏప్రిల్ 13, ప్రభాతవార్త: మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించి గ్రామ సర్పంచ్ డి ఆర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వేసవి కాలం సందర్భంగా ఉపాధి హామీ పథకంలో భాగంగాఉపాధి కూలీలకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిచే మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి సర్పంచ్ డిఆర్ విజయ్ కుమార్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గడ్డంకృష్ణారెడ్డి, రమేష్ నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, డి.వై రామన్న, ఉపాధి హామీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోండి

◆ ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్

లింగాల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : లింగాల మండలం పరిధిలోని మగ్గంపూర్ గ్రామంలో సోమవారం రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యంతో పాటు నిబంధనలు పాటించకపోవడం వల్లనే జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించి తమ ప్రాణాలను కాపాడుకోవడంతో పాటు ఇతరుల భద్రతను కూడా కాపాడాలని సూచించారు. ప్రతి ఒక్క వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించిసీట్ బెల్ట్ వినియోగం మద్యంసేవించి వాహనం నడపరాదని వేగపరిమితల ను పాటించడం డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం చేయకూడదని సూచనలు చేశారు. గ్రామంలో రోడ్డు భద్రతను పర్యవేక్షించేందుకు ఎనిమిది మందితో కూడిన రోడ్డు భాగంగా కమిటీని ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామస్తులతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పార్వతమ్మ, వార్డు మెంబర్లు, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- అదనపు ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు

కల్వకుర్తి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రాణాలను రక్షించుకోవాలని అదనపు ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తర్నికల్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌తో కలిసి అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు పాల్గొని అరైవ్ అలైవ్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలోసగటున ప్రతి నాలుగు నిమిషాలకు ఒక్క రోడ్డు ప్రమాదం జరుగుతుందని, వీరిలో ఎక్కువ శాతం యువత మృతి చెందుతున్నారని, ప్రతి ఒక్కరు బాధ్యతగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. వాహనం నడిపే వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి, రాంగ్ రూట్లో, అతివేగంగా,నిర్లక్ష్యంగా వాహనంనడపకూడదని తెలిపారు. అలాగే వాహనం నడిపేటప్పుడు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే కుటుంబానికి తీరని బాధ మిగులుతుందని, రోడ్డు భద్రత నియమాలు పాటించి వాహనాలు నడిపితే కొంతవరకైనా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి సబ్ డివిజన్ డిఎస్పి వెంకట్ రెడ్డి, కల్వకుర్తి సిఐ నాగార్జున, ఎస్ఐ మాధవరెడ్డి, తర్నికల్ గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ ప్రజలు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యానికి చేరాలి: వంగూరు ఎస్ఐ మహేష్ గౌడ్

వంగూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త: రహదారులపై జరుగుతున్న ప్రమాదాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా రోడ్డు నిబంధనలను పాటించాలని వంగూరు ఎస్ఐ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. ప్రమాదాల నివారణ అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం వంగూరు మండల పరిధిలోని 27 గ్రామపంచాయతీలలో గ్రామ సభలను నిర్వహించారు. వంగూరు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి తహసిల్దార్ మురళీమోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు వాహనదారులు అతివేగాన్ని నిరోధించి తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని బైక్ పై వెళుతున్న వాహనదారులుహెల్మెట్ ధరించి వాహనాన్ని అతివేగంతో నడపకుండా సురక్షితంగా గమ్యానికి చేరుకునేటట్లు రోడ్డు నియమాలను పాటించాలని ఆయన తెలిపారు.రహదారులపై ప్రమాదాల బారిన పడితే తమ కుటుంబం పరిస్థితి రోడ్డున పడే అవకాశాలు ఉన్నాయని కుటుంబ సభ్యులను రోడ్డున పడకుండా చూసుకొని వాహనాలను నెమ్మదిగా నడిపి ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదయ్య, మండలరెవెన్యూ అధికారులు శేఖర్,సంతోష్, పంచాయతీ కార్యదర్శి రమేష్, గ్రామ పెద్దలు యువకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా బృంగి ఆనంద్‌కుమార్ జన్మదినోత్సవం

బృంగి ఆనంద్‌కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త: కల్వకుర్తి మాజీ సర్పంచ్, బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్ జన్మదిన వేడుకలను కల్వకుర్తి పట్టణంలో బీఆర్‌కే అభిమాన సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కల్వకుర్తి పట్టణంలో కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి పాలమూరు చౌరస్తాలో ఏర్పాటు చేసిన కేక్‌ను బృంగి ఆనంద్‌కుమార్ కట్ చేసి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల తన భర్త ఆనంద్‌కుమార్‌ను శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ తినిపించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోఆనంద్‌కుమార్‌ను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలుకృషి చేసిన ఏకైక వ్యక్తి ఆనంద్‌కుమార్ అని కొనియాడారు. న్యాయం కోసం పోరాడి, ప్రజలకు నేనున్నానని భరోసా కల్పిస్తూ అందరిలో ఒక్కడిలా కాకుండా అందరితో సమానంగా కలిసి ఉంటూ ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకొనే మంచి మనసున్న నేత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బీఆర్‌కే అభిమాన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గత్ప గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు

దామరగిద్ద, ఏప్రిల్ 13 ప్రభాతవార్త: దామరగిద్ద మండలం గత్ప గ్రామంలో సర్పంచ్ ఆవిటి మల్లమ్మ ఆధ్వర్యంలో గ్రామంలో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయించారు. ఈ లైట్లు ఏర్పాటు చేయడంతో గ్రామంలోని వీధులు ప్రకాశవంతంగా మారి,రాత్రి సమయంలోప్రజలకు సౌకర్యంగా మారింది. ముఖ్యంగా మహిళలు,వృద్ధులు, విద్యార్థులు సురక్షితంగాసంచరించేందుకు వీలుకలిగిందని గ్రామస్తులు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్ ఆవిటి మల్లమ్మకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింత కొనసాగాలని కోరుకున్నారు.

కోల్పూర్‌లో చలివేంద్రం ప్రారంభం

మాగనూర్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా, మాగనూర్ మండలం కోల్పూర్ గ్రామంలో బీమ్ సేన సేవాసమితి సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం సోమవారం ప్రారంభించారు. సంఘం రాష్ట్ర వ్యవస్థాపకులు నాగేశ్వర్,ప్రధాన కార్యదర్శి మహమూద్ హాజీ బాబా, మాజీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రెసిడెంట్ స్వామి గౌడ్, సంఘం ప్రధాన సలహాదారు హెచ్.కె ఉసినప్ప ప్రోత్సాహంతో ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ ముద్దు రాములును సంఘం సభ్యులు శాలువాతో సన్మానించారు. ప్రస్తుతం ఎండలు దంచి కొడుతున్నాయని సమయానికి సరిపడా నీరు తీసుకోకపోతే ప్రమాదం సంభవించేఅవకాశం ఉన్నందున బాటసారులు చలివేంద్రాన్ని వినియోగించుకొని సమయానికి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సంఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పరశురాం,గ్రామ పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

నారాయణపేట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త: అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మీపతి గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నారాయణపేట ఆధ్వర్యంలో ఉమెన్ డెవలప్మెంట్ సెంటర్‌లోన్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమాన్ని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ అమూల్యమైన సూక్తులను స్మరించుకుంటూ, భారతదేశ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులలో భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ ఒకరని తెలిపారు. స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ రూపకర్తగా న్యాయనిపుణుడు, ఆర్థికవేత్త మరియు సంఘ సంస్కర్తగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సదస్సులో పాల్గొన్న ప్రజలకు బాల్య వివాహాలు, బాల కార్మిక చట్టాలు, వరకట్న వేధింపులు, పోక్సో చట్టాలు, ప్రాథమిక హక్కులు, లోక్ అదాలత్ ద్వారాఉచిత న్యాయం, ఉచిత న్యాయ సహాయం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు, ఉమెన్ డెవలప్మెంట్ సెంటర్ టీచర్ మహాదేవి, వార్డు కౌన్సిలర్ సత్యరఘుపాల్ రెడ్డి, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

తర్నికల్‌లో 'అరైవ్ అలైవ్' కార్యక్రమానికి శ్రీకారం

- రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు అరైవ్ అలైవ్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతోనే రోడ్డు భద్రత సాధ్యమవుతుందని, ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తోన్న అరైవ్ అలైవ్‌లో భాగంగా రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామ పంచాయతీలో సోమవారం అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని సోమవారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామ సర్పంచ్ వరలక్ష్మి స్వంత నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నేటి నుండి ఈ నెల 18వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలు మరియు మున్సిపాలిటీలలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల భద్రత, సంక్షేమమే లక్ష్యంగాఅధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల సహకారంతోనే ప్రమాదాలను తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని స్పష్టం చేశారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం, ట్రాఫిక్ నిబంధనల పట్ల బాధ్యతాయుత ప్రవర్తనను అలవరచడం, రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రాణ నష్టాన్ని నివారించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.కలెక్టర్ గ్రామంలోని బ్లాక్ స్పాట్ ప్రాంతాలను పరిశీలించి,వాహనదారులకు స్పష్టంగా రహదారి కనిపించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖ నుండి ప్రమాదాల నివారణపై అరైవ్ అలైవ్ కార్యక్రమాలతో ప్రతిరోజు అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీవో చిన్న బాలు, గ్రామ సర్పంచివరలక్ష్మి, కల్వకుర్తిడీఎస్పీ,తహసిల్దార్, అధికారులు పాల్గొన్నారు.

వార్తల్లో నిలిచేందుకే తాపత్రయం

- అభివృద్ధి వదిలేసి..రోజుకో సంచలన ఆరోపణలు
- 119 మంది ఎమ్మెల్యేలలో ఆయనో వెరైటీ..
- సారా తాగి 120ఏళ్లు బతకండి అనడం దురదృష్టకరం
- తట్టెడు ఇసుక తీయనియ్యనన్న హామీ గాలికి..
- జడ్చర్ల ఎమ్మెల్యేపై బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి విమర్శ

మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

జడ్చర్ల, ఏప్రిల్ 13,ప్రభాతవార్త: ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ఎలా ముందుకు తీసుకెళ్లాలి అనే దానిపై సమాలోచన చేయాలి కానీ ఇప్పసారా తాగితే 120 ఏళ్ల బతుకుతారని అందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్ప సార తయారీకి అనుమతి ఇవ్వాలని కోరడం దురదృష్టకరమని బిజెపి రాష్ట్ర నాయకుడు, సంసద్ ఖేల్ మహోత్సవ్ మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఇన్‌చార్జి ముచ్చర్ల జనార్దన్ రెడ్డి అన్నారు. ప్రజాక్షేత్రంలో ప్రజల ద్వారా ఎన్నుకోబడ్డ ఎమ్మెల్యే ప్రజలకు భావితరాలకు పనికొచ్చే విధంగా దిశా నిర్దేశం చేయాలి కానీ నియోజకవర్గాన్ని గాలికి వదిలేసి తాను ఎప్పుడు వార్తల్లో ఉండాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి రోజుకో సంచలన వార్తలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి. సోమవారం జడ్చర్ల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు బుచ్చర్ల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని 119 మంది ఎమ్మెల్యేలల్లో జడ్చర్లఎమ్మెల్యేను వెరైటీ ఎమ్మెల్యేగా పిలుస్తున్నారని రోజు ఒక సంచలనం ఉండాలి రోజు ఒక గొప్పతనం ఉండాలని తాను ఎప్పుడు వార్తల్లో ఉండాలని జడ్చర్ల ఎమ్మెల్యే భావిస్తున్నారని ఎమ్మెల్యే ధోరణి సిగ్గు చేటు అని అన్నారు. జడ్చర్ల నియోజకవర్గం నుండి ఒక తట్టెడు ఇసుక కూడా అక్రమంగా రవాణా చెయ్యనీయమని ఎన్నికల సమయంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారని కానీ జడ్చర్ల నియోజకవర్గం నుండి వందలాది ఇసుక టిప్పర్లు ఇతర ప్రాంతాలకు తరలుతున్నాయని ఫిల్టర్ ఇసుక మాఫియా పెట్రేగిపోతుందని వాటిపై ఎమ్మెల్యే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఎన్నికల సమయంలో ఇచ్చిన ఇసుక హామీని ఎమ్మెల్యే మర్చిపోయారా అని ప్రశ్నించారు జడ్చర్ల నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని జడ్చర్ల మండలంలోని గంగాపూర్ నుండి బాలనగర్ వరకు నిర్మిస్తున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని తద్వారా గంగాపూర్ -లింగంపేట్ -కోడుగల్ వెళ్లే విద్యార్థులు ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడితీరా గాయాల పాలవుతున్నారని ఆ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేసేందుకు చొరవ చూపాలని హితవు పలికారు. స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గంలోని అభివృద్ధి పనులపై దృష్టి పెట్టకుంటే త్వరలోనే బిజెపి తరఫున రాస్తారోకోలు పాదయాత్రలు చేపడుతామని ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హెచ్చరించారు.

కార్పొరేట్ కంపెనీలతో రైతులకు అన్యాయం

సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్

మాట్లాడుతున్న సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్

మదనాపురం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త: కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యవస్థను బ్రష్టు పట్టిస్తుందని సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ జబ్బార్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విబిజీ రాంజీగా ఏర్పాటుచేసిన ఉపాధి హామీ పథకం పేరును మార్చి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గా ఏర్పాటు చేయాలన్నారు. కార్పొరేట్ విత్తన కంపెనీలతో పిఎం నరేంద్ర మోడీ కొమ్ము కాస్తు రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు.కార్పొరేట్ కంపెనీలు ఇచ్చే విత్తనాలు పండకపోతే రైతులు ఎంతోఆవేదనకు గురవుతారన్నారు. నిరుపేదలు,దళితులు, మహిళలను గౌరవించకుండా చట్టాలను బ్రష్టు పట్టిస్తూ తప్పుదోవ పట్టిస్తున్న మోడీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కేరళ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ కేంద్ర బిజెపితోసిపిఎం పొత్తుఉందని అనడం శోచనీయంగా ఉందన్నారు. కేరళ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి 50 శాతం నిధులను కేటాయిస్తే తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు కేటాయించడం లేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అరకొరగా అమలు చేస్తూ మభ్యపెడుతున్న రాష్ట్ర ప్రభుత్వ తీరును అందరూ గమనిస్తున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై సిపిఎం శ్రేణులంతా ప్రజలకు వివరిస్తూ చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులుమండ్లరాజు, సిపిఎం మండలకార్యదర్శి వెంకట రాములు, నాయకులు మణివర్ధన్, ప్రసాద్, చెన్నయ్య, చిరంజీవి, సత్యనారాయణ, చెంద్రాయుడు, సుధాకర్, రాజు, మొగిలి, మాసన్న పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం కృషి చేయాలి : ఎస్పీ

దామరగిద్ద, ఏప్రిల్ 13 ప్రభాతవార్త: గ్రామ సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు కంకణ బంధువులు కావాలని వాహనదారులు డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలని జిల్లా ఎస్పీ డా. వినీత్ దామరగిద్ద గ్రామసభలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో, అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నియంత్రించడం, ప్రజల్లో ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యతాభావం పెంపొందించడం లక్ష్యంగా అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ఏప్రిల్ 13 నుండి 18 వరకు జిల్లావ్యాప్తంగా విస్తృతంగా నిర్వహిస్తు న్నారు.ఈ సందర్భంగా ఎస్పీ డా. వినీత్ మాట్లాడుతూ ప్రస్తుత కాలం లో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రజల్లో డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం అరైవ్ అలైవ్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం , డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వంటి అంశాలేనని పేర్కొన్నారు.ఇతర మరణాల కంటే రోడ్డు ప్రమాద మరణాలు ఎక్కువగా అవుతున్నాయని రోడ్డు ప్రమాదాలు రోజు రోజుకు గణనీయంగా పెరుగుతున్నాయని వీటిని అరికట్టాలంటే ప్రతి ఒక్కరు డిఫెన్స్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని ఇట్టి కృషి అనేది ప్రతి గ్రామము నుండి మొదలవ్వాలని గ్రామం బాగుంటేనే దేశం బాగుంటుందని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతిజ్ఞ నిర్వహించారు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్య క్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐలు శివశంకర్, సైదులు, ఆర్టీవో మెగా గాంధీ, తహసిల్దార్ తిరుపతయ్య, ఎంపీవో ఉదయ్, గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి, ఉపసర్పంచ్ సత్తి సత్యనారాయణ, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పుట్టి ఈదప్ప, ఎస్సై రాజు, వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే.. సురక్షితంగా ఇంటికి చేరుకోవచ్చు

మత్తుకు బానిసై అందమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దు దేవరకద్ర ఎస్సై నాగన్న

మాట్లాడుతున్న దేవరకద్ర ఎస్సై నాగన్న

దేవరకద్ర, ఏప్రిల్13 ప్రభాతవార్త: కౌకుంట్ల మండల కేంద్రంలోని శివాలయం ఆవరణలో అలైవ్ అరైవ్ కార్యక్రమంలో భాగంగా సురక్షితంగా ప్రయాణించి ప్రాణాలతో గమ్యానికి చేరుకోండి అని దేవరకద్ర ఎస్సై నాగన్న అన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు హెల్మెట్ సీటు బెల్టులను ధరించి రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే సురక్షితంగా ప్రయాణం చేసి ఇంటికి చేరవచ్చని, ముఖ్యంగా సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు.అదేవిధంగా మత్తుకు బానిసై అందమైన జీవితాలను నాశనం చేసుకోవద్దు అన్నారు.మత్తు పదార్థాల(డ్రగ్స్) వల్ల కలిగే నష్టాలు, ప్రమాదాలు, ఆరోగ్య సమస్యలు సమాజం పై ప్రభావం తాత్కాలిక ఆనందం కోసం సరదాగా ప్రారంభమయ్యే మాదకద్రవ్యాల వినియోగం క్రమంగా వ్యక్తులను బానిసలుగా మార్చేస్తుంది. ప్రధానంగా యువత వీటికి అలవాటు పడితే వారి బంగారు భవిష్యత్తు అంధకారంగా మారడంతో పాటు, వారి కుటుంబాలపై తీవ్ర ప్రభావం పడుతుంది.యువత వ్యసనాలకు బానిస కావద్దని సర్పంచ్ విద్యార్థులను సూచించారు.జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు, అలవాటు పడడం వల్ల తమ జీవితాలు నాశనం కావడంతో పాటు కుటుంబాలు రోడ్డున పడుతాయని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఎవరైనా సరే శిక్ష తప్పదు అన్నారు. ప్రతి ఒక్కరుమత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. అనంతరం దేవరకద్ర ఎస్సై నాగన్నను సర్పంచ్ నరేష్, ప్రధాన కార్యదర్శి కిషన్ రావు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు, యువకులు, ఎస్ఐ రాజశేఖర్, ముస్తాక్ ,పోలీస్ బృందం పాల్గొన్నారు.

వీధిలైట్లపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

వార్తా కథనంతో అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

వార్త ఎఫెక్ట్

నవాబుపేట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : పట్టపగలే వెలుగుతున్న వీధిలైట్ల వార్తా కథనం ఎఫెక్ట్‌తో జిల్లా విద్యుత్ యంత్రాంగం అధికారులు మండల విద్యుత్ అధికారులకు గ్రామపంచాయతీ కార్యదర్శులకు, సర్పంచ్‌లకు వీధిలైట్లు ఆన్ ఆఫ్ స్విచ్ లను వెంటనే మరమ్మతులు చేసి వెంటనే ప్రతి గ్రామపంచాయతీలో చర్యలు చేపట్టాలని ఉదయం 6 గంటలకు బంద్ చేసి సాయంత్రం 6 గంటలకు లైట్లు వెలిగేలా చూడాలని గ్రామపంచాయతీ అధికారులకు, సర్పంచులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండల అధికారులు ఎంపీడీవో జయరాం నాయక్ గ్రామ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఏ ఒక్క గ్రామ పంచాయతీలో పగటివేళలో బల్బులు వెలగ రాదని అవసరమైన చోట్ల విద్యుత్ వైర్లు అమర్చి సమస్యను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శులకు సర్పంచ్లకు ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాలను నిర్లక్ష్యం చేసినచో అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఆదేశాలు వచ్చాయని విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కూడా ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

ఎలక్ట్రికల్ వాహనాన్ని పరిశీలించిన కలెక్టర్

గద్వాల ఏప్రిల్ 13,ప్రభాతవార్త: ఉండవెల్లి మండలం బొంకూరు గ్రామానికి చెందిన యువకుడు బీచుపల్లి స్వయంగా తయారు చేసిన ఎలక్ట్రికల్ వాహనాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ఐడిఓసీ వద్ద పరిశీలించారు. ఈ సందర్భంగా బీచుపల్లి ఎలక్ట్రికల్ వాహనాలను తయారు చేసేందుకు పరిశ్రమల శాఖ నుంచి తనకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయించాలని కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా తయారు చేసిన ఎలక్ట్రికల్ వాహనం నాణ్యత, భద్రతను సంబంధితఅధికారులు పరిశీలించాల్సి ఉందన్నారు. నిబంధనల ప్రకారం ఎలక్ట్రికల్ వాహన తయారీ అనుమతులు పొందాల్సి ఉంటుందన్నారు. విధివిధానాలను అనుసరించి వాహనాల తయారీకి సహకారంపై పరిశీలించాలని ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వరగౌడ్‌కు తెలిపారు.

అయ్యవారిపల్లిలో వేగవంతంగా సాగుతున్న పనులు

ఉప్పునుంతల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త: మండలంలోని అయ్యవారిపల్లిలో గ్రామ మహిళా సమాఖ్య భవన పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది కర్నే లక్ష్మీనారాయణ, గ్రామ సర్పంచ్ జిల్లెల్ల జగత్ రెడ్డి లు స్లాబ్ నిర్మాణ పనులు ప్రారంభించారు. పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని సర్పంచ పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది కర్నే లక్ష్మీనారాయణ సూచనల మేరకు పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని సర్పంచ్ పేర్కొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా, కంసానిపల్లి మాజీ సర్పంచ్,సీనియర్ న్యాయవాది కర్నేలక్ష్మీనారాయణఇటీవల పార్టీ అధిష్టానం అప్పగించడంతో గ్రామ సర్పంచ్ జిల్లెల జగత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయనను ప్రత్యేకంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జిల్లెల్ల జగత్‌రెడ్డితో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు,గ్రామస్తులు నరేందర్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

దేవరకద్ర, ఏప్రిల్ 13 ప్రభాతవార్త: డా. బి.ఆర్ అంబేద్కర్ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన వార్త పత్రికతో మాట్లాడుతూ అంబేద్కర్ జీవితంలో ఎన్నో కష్టాలు, ఇబ్బందులను ఎదుర్కొని ఒక మహోన్నత దివ్య వ్యక్తిగా మన మధ్యకు వచ్చారన్నారు. అందరికీ సమాన హక్కులు, కల్పించాలనే ధ్యేయంతో రాజ్యాంగాన్ని రచించి, భారతదేశానికి అందించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ డా. బి.ఆర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, ఆర్థిక రాజకీయ, సామాజికవేత్తగా,అనేకకోణాల్లోభారతదేశ ప్రజల చిరస్థాయిలో నిలిచిపోయిన వ్యక్తిఅని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను ఆశయాలను ఆచరిస్తేనే సమాజంనిజమైన అభివృద్ధి సాధిస్తుందని ఎమ్మెల్యే అన్నారు.

దారిమళ్లుతున్న రేషన్ బియ్యాన్ని అడ్డుకోవాలి

బిజినేపల్లి, ఏప్రిల్13 ప్రభాతవార్త: పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యం దారిమళ్లుతున్నాయని బిజెపి మాజీ మండల అధ్యక్షులు గుమ్మకొండ భూషయ్య ఓ ప్రకటనలో కోరారు. మండలంలోని ఆయా గ్రామాల్లో రేషన్ దుకాణ ద్వారా సరఫరా కావాల్సిన రేషన్ బియ్యాన్ని డీలర్లు తక్కువ ధరకు లబ్ధిదారుల వద్ద కొనుగోలు చేసి రైస్ మిల్లర్లకు ఎక్కువ ధరకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. రేషన్ బియ్యం అక్రమ తరలింపు పై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వివరించారు. లట్టుపల్లి కేంద్రంగా కొందరు దళారులు రైస్ మిల్లర్లకు అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారని ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులతో ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. దళారులను గుర్తించి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దారిమళ్లుతున్న రేషన్ బియ్యం పై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు వివరించారు.

మహిళా సంక్షేమానికి పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 1,2,3వ డివిజన్లలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి పాల్గొని చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్‌మాట్లాడుతూ ఇందిరమ్మచీరల విశిష్టతను వాటి నాణ్యతను గురించి మాట్లాడుతూ గతంలో పంపిణీ చేసిన చీరలు కేవలం ఇంటి అవసరాలకు, పొలాలకు పరిమితమయ్యేవని గుర్తు చేస్తూ ప్రస్తుత చీరలు ఎంతో నాణ్యతతో కూడుకున్నవని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఇందిరమ్మ చీరలు అత్యంత నాణ్యమైనవని, వీటిని కేవలం పక్కన పెట్టకుండా ప్రతి మహిళా ధరించాలన్నారు. ప్రజల్లో నమ్మకం కలిగించేందుకు తానుకూడా స్వయంగాఈ చీరను కట్టుకుని చూపిస్తాను" అని మేయర్ ప్రకటించడం తో అక్కడ మహిళలు అంతా హర్షధ్వానాల మధ్య తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ మంజులరెడ్డి, కార్పొరేటర్, వార్డ్ అధికారులు,కాంగ్రెస్ నాయకులు సిరాజ్ ఖాద్రి,మైత్రి యాదయ్య, గుమ్మాల శ్రీనివాస్, మహిళ మణులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

(మొదటి పేజీ తరువాయి)

కానీ చేయవద్దని, వారి గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకొనే విధంగా జాగ్రతగా వాహనాలను నడపాలని అన్నారు. ప్రతియేటా రోడ్డు ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని, ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు సీటు బెల్ట్ ను ధరించి వాహనాలను నడపాలి అన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ తో పాటుజిల్లా రవాణాశాఖ అధికారి రఘుకుమార్,ఆర్‌బి సూపరింటెండెంట్ ఇంజనీర్ సంధ్య, పోలీసు శాఖ అధికారులు పాల్గొన్నారు.

అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం